## సోది తెచ్చిన ముప్పు

మా మామగార్కి సోది చెప్పించుకోవడము అంటే బలే పిచ్చి ఒక సారి మా యింటి ముందు నుండి సోదేయమ్మ సోది అంటూ సోదెమ్మ పోతు వుంటే మా మామగారు సోదెమ్మని పిలచి సోది చెప్పమని తవ్వెడు బియ్యం చేటలో పోసెసర్కి సోదెమ్మ ఏదో అమ్మవారు పూనిన దానిలాగ పోజ్ పెట్టి మీ యింట్లో దయ్యం వుంది మిమ్ము అందరినీ పీడిస్తుంది. అని యింకా ఏవో చెప్పి చల్లగా జారుకొంది.

దయ్యాలు భూతాలు అంటే మా మామగార్కి చాల భయం అందు చేత వెంటనే మావూరు కొత్తగా వచ్చిన మంత్రాలు మరిదయ్యను మా ఇంట్లో వున్న దయ్యాన్ని వదలు కొట్టటానికి పది రూపాయిలుకి మాట్లాడి తీసుకవచ్చేరు.

మంత్రాలు మరిదయ్య మా మావగారి గదిలో తలుపు వేసుకొని ఒక అరగంటసేపు ఏవో మంత్రాలు చదివి ఒక సీసాను చేత్తో పట్టుకొని యివతలికి వచ్చి మా మామగారితో మీ యింట్లో వున్న దయ్యాన్ని యీ సీసాలో దించి వేసినాను. ఇక మీరు హాయిగా వుండవచ్చు. అని పది రూపాయలు పట్టుకొని చల్లగా జారుకొన్నాడు.

ఆ మర్నాడు మా మామగారు పెట్టెలో వున్న రెండు వందలు రూపాయిలు చూసుకొనేసర్కి. అవి కాస్తా కనిపించలేదు ఇది మంత్రాలు మరిదయ్య పనేనన్ని మా మావగారు వాడు వుండే చోటికి వెళ్లెసర్కి అప్పటికే మా వూరు వదలివేసి ఏ వూరో వెళ్లి పోయేడు ఆ తరువాత తెలిసింది సోదెమ్మ మరిదయ్య. భార్యా భర్తలని. ఆ దెబ్బతో మా యింట్లో దయ్యాలు భూతాలు వున్నాయంటే మా మామగారు నమ్మేవారు కాదు.

—ఆర్. వెంకట్రావు.



## మెదడుకు మేత వెయ్యండి! బాలకవి

సరియైన సమాధానము :—

1. మూడుకూరలు పూర్తిగా తిని, తర్వాత "కూరవెయ్యి" అంటే తనయింట్లో వండనకూరే మళ్లీ వేయగలుగుతుంది.
2. వృత్తాకారంగా ఒకరి తర్వాత ఒకరు కూర్చుంటే పదిమంది అబ్బాయిల మధ్య పదిమంది అమ్మాయిలూ కూర్చొనుటకు వీలుంటుంది.

వచ్చే సంచికలో మరియొక సమస్య.

— రచయిత

—: సమాధానకర్తల పేర్లు :—

| | | | |
|---|---|---|---|
| తె. శ. రావు | పామిడి | కానుపర్తి దుర్గారావు | బుచ్చికొండ |
| ఈ. ఎస్. మణి | ,, | ఎం. ఎస్. ఆర్. పట్నాయక్ | వాల్తేరు |
| బోటు జగన్నాథస్వామి | పార్వతీపురం | కాల్వగట్టు శ్రీనివాసులు | తిరుపతి |

## అనూరాధ ఆగమనం

ఆనాడు మా గ్రామ పంచాయతీ బోర్డు అరుగుమీద కూర్చున్నాను స్నేహితులతో పిచ్చాపాటి మాట్లాడుతూ.

ఇంతలో ప్రక్కింటి ముసలమ్మ మాదగ్గరి కొచ్చి, "అనూరాధ వచ్చిందా బాబూ?" అని అడిగింది.

మా యింట్లో గాని. మా బంధువుల్లో గానీ అనూరాధ అనే పేరుగలవారెవ్వరూ లేరు పోనీ ఆ ముసలమ్మ గారి సంబంధీకుల్లో ఎవరైనా వున్నారా అంటే అదీ లేదు మరి ఎవరీ అనూరాధ?... కాసేపు బుర్ర బద్దలు చేసుకున్నాను. కానీ అంతు చిక్కలేదు. చివరికి... "అనూరాధెవ్వరో నాకు గుర్తు రావటం లేదండి! కాని పోయినా ఇటు వైపు ఎవ్వరూ రాలేదు గూడాను" అన్నాను ముసలమ్మతో.

"అనూరాధెవ్వరో గుర్తు రావడం లేదంటావేమిటి బాబూ! అనూరాధ కార్తె వచ్చిందా లేదా అని నే అడుగుతుంటేను!" అప్పుడి ముసలమ్మ బోసి నోరు తెరచి ముసి ముసి నవ్వులు నవ్వుతూ.

—అలపర్తి వెంకటసుబ్బారావు.

★